క్లుప్తంగా

శాకాంబరిగా అజ్జాలమ్మ వారు



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న అజ్జాలమ్మ అమ్మవారు

ఆకివీడు: ఆషాడ మాసంలో గ్రామ దేవతను కొలుచుకోవడం ద్వారా అమ్మ చల్లని దీవెనలం దిస్తుందని భక్తుల నమ్మికం. మండలంలోని అజ్జమూరు గ్రామంలో అజ్జాలమ్మ అమ్మవారిని శుక్రవారం శాకాంబరి అలంకరణ చేసి, గ్రామ ఆడపడుచులు ఆషాఢ మాస సారె సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు తమ తమ ఇళ్ల వద్ద నుంచి సారెతో ఊరేగిం పుగా ఆలయంకు వచ్చి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారికి సారె సమర్పించారు. పాడి పం టలు వృద్ధి చెందాలని, సిరి సంపదలు, సౌభాగ్యం కల్పించాలని అమ్మ దీవెనల్ని కోరారు. వివిధ కూరగాయలతో అమ్మవారికి విశేష అలంకరణ చేశారు.

కుక్కలకు కుటుంబ నియంత్రణ



ఏబీసీ ఇంజక్షన్ చేసేందుకు స్థానికంగా కుక్కల్ని వలలతో పడుతున్న దృశ్యం

ఆకివీడు: కుక్కల బెడద నివారించేందుకు నగర పంచాయతీ చర్యలు చేపట్టింది. దానిలో భాగంగా వీధి కుక్కల్ని వలలతో పట్టి ప్రత్యేక వాహనంలో భీమవరం తరలిస్తున్నారు. అక్కడ యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) ఇం జక్షన్ ఇచ్చి, పది రోజులు పర్యవేక్షణలో ఉంచు తారని నగర పంచాయతీ శానిటరీ అధికారి సాకేత్ తెలిపారు. అనంతరం వాటిని స్థానికం గా వదిలివేస్తారన్నారు. పట్టణంలో కుక్కలు వృద్ధి చెందకుండా ఉంటాయని చెప్పారు. కుక్కలబెడదను నివారించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

ఎస్ఆర్‌కేఆర్‌లో ముగిసిన ఎఫ్‌డీపీ



ఎఫ్‌డీపీలో శిక్షణ పొందిన అధ్యాపకులు

భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరిం గ్ కళాశాలలో సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ అల్ట్రా ఫైన్ గ్రైండ్ మెటీరియల్స్ అండ్ కాం పోజిట్స్ అనే అంశంపై ఐదు రోజులపాటు జరి గిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శుక్రవారం తో ముగిసింది. జేఎన్టీయూకే కాలేజ్ ఆఫ్ ఇం జనీరింగ్ మెకానికల్ విభాగం, జేఎన్టీయూకే, ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం సంయుక్తంగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి మెకానికల్ ఇంజనీ రింగ్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కే సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బిహెచ్‌వి ఎస్ రామకృష్ణంరాజు మాట్లాడుతూ అధు నాతన సాంకేతిక పరిజ్ఞానంలో ఎప్పటిక ప్పుడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పారిశ్రామిక ప్రగతిలో మిళితం చేసేలా చేయగ లిగితేనే భవిష్యత్తు సాంకేతిక ప్రగతికి ఉపయో గపడుతుందని పేర్కొన్నారు. గ్రౌండ్ లేబుల్‌లో కూడా సోలార్ ప్యానల్స్ ఉపయోగించే విధం గా ప్రయోగాలు జరగాల్సిన అవశ్యకత ఉంద న్నారు. కార్యక్రమంలో సహాయ కోఆర్డినేట ర్‌గా శివరాం, కొత్త డాక్టర్ కే తరుణ్ కుమార్, బి దుర్గాప్రసాద్, స్వామి చిన్నమిల్లి తదితరులు వ్యవహరించారు. వివిధ కళాశాల నుంచి 70 మంది శిక్షణ పొందారు.

ముందస్తు సార్వా సాగు చేపట్టాలి

భీమవరం అర్బన్: ముందస్తు సార్వా సాగు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి వైవీ ఎస్ ప్రసాద్ అన్నారు. భీమవరం మండలం లోని కొవ్వాడ అన్నవరం గ్రామంలో శుక్ర వారం కౌలు రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి వైవీఎస్ ప్రసాద్ మాట్లా డుతూ ముందస్తుగా సార్వా సాగు చేపడితే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వచ్చే భారీ వర్షాలు, తుఫాన్‌లు దాటి నుంచి పంటను రక్షించుకోవచ్చాన్నారు. వర్షాలు పడుతున్నా యని, పంటకాలువలు ద్వారా సాగు నీరు వస్తుందని రైతులు వరినాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని రైతులకు సూచించారు. కౌలు గుర్తింపు కార్డు కాల పరిమితి 11నెలలు మాత్రమే ఉంటుందన్నారు. కౌలు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందన్నారు. అల్లూరి సాయిరాజు, సుబ్రహ్మణ్యరాజు, నల్లమోతు రమేష్, నడింప ల్లి కృష్ణంరాజు, దండు సత్యనారాయణ, జం గం యోహాన్ రాజు, తలగాల్ల నాగేశ్వరరావు, తలగల్ల వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తి అందరికీ ఆదర్శం

ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

ఆకివీడు: దేశం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహా వీరుడు విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమర యోధులు అల్లూరి సీతారామరాజు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశభక్తితో ముందుకు వెళ్లాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సుజాత పిలుపుని చ్చారు. మండలంలోని దుంపగడప వీవీ.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి జయంతిని శుక్ర వారం నిర్వహించారు. కళాశాల ప్లానిగ్ అండ్ డవల ప్‌మెంట్ కమిటీ కార్యదర్శి డాక్టర్ పీబీ.ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తెలుగువారి పౌరుషాన్ని చాటిన విప్లవాగ్ని అల్లూరి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులరి ్పంచారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో అల్లూరి జయం తిని నిర్వహించారు.



ఆకివీడు: దుంపగడప వీవీగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



కోపల్లెలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

కాళ్ల: మండలంలో శుక్రవారం మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనం గా జరిగాయి. పెదఅమీరం, కోపల్లె, ఏలూరు పాడు, జువ్వలపాలెం, కాళ్ళకూరు, కలవపూడి, మాలవానితిప్ప, జక్కరం, ప్రాతాళ్లమెరక, కోలనప ల్లి తదితర గ్రామాల్లో అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్లు, ఎంపీటీసీలు, క్షత్రియ యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి జయంతి

వీరవాసరం: మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు 128వ జయంతి సందర్భంగా వీరవా సరం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు వేండ్ర దివా కర్ ఆధ్వర్యంలో వీరవాసరం పోలీస్ స్టేషన్ వద్ద 42 ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసిన శ్రీ అల్లూరి సీతారా మరాజు విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమంలో స్థాని కులు, మండల మాజీ అధ్యక్షులు కోడి నరసింహం , జిల్లా కోశాధికారి కూరెళ్ల నరసింహ రావు, యరకరాజు చిన్న బాబు, నాగరాజు వెంకట శ్రీనివాస రాజు, యరకరాజు హరిబాబు, జిల్లా మహిళా మోర్చ నాయకురాలు దగ్గు రమణ కుమారి, జిల్లా కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ గండి దుర్గా మహేష్, పార్టీ మండల కార్యదర్శి మద్దాల శివాజీ నగేష్, సీనియర్ నాయ కులు సిరిపురపు నరేష్ కుమార్, దొడ్డిపట్ల సుబ్బా రావు, చించినాడ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రుత్తల నారాయణ రావు, మం డల కార్యదర్శి ముదునూరి ప్రసాద్ రాజు, మండల ఉపాధ్యక్షుడు బీశెట్టి అరవల రాజు, మండల కార్య వర్గ సభ్యులు ఇమ్మలరాజు నరసింహ రాజు, సు. దీర్, ఆదారి శ్రీను, సర్రాజు నాగరాజు పాల్గొ న్నారు.

భీమవరంలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

భీమవరం: పట్టణంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు పలు విద్యాసంస్థలు, ప్రజాసం ఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఆదిత్య స్కూల్లో నిర్వహించిన కార్యక్రమం లో స్కూల్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణంరాజు మాట్లా డుతూ సీతారామరాజును స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి శ్రీనివాస్, బి యుగసుధ, కేవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్వోదయ మండలి ప్రతినిధులు గాంధీ కస్తూరిబా భవనంలో అల్లూరి జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరి ప్రసాదరా జు, బుద్దరాజు వెంకటపతిరాజు, చింతలపాటి రామకృష్ణంరాజు, వి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్ కళాశాలలో...

డీఎన్నార్ కళాశాలలో అల్లూరి జయంతి, కళాశాల వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ముం దుగా కళాశాల వ్యవస్థాపకుడు దంతులూరి నారాయణరాజు విగ్రహానికి అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకటనర్సింహరాజు, గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి మోజెస్, కళాశాల జాయింట్ సెక్రటరీ కె రామకృ ష్ణంరాజు, ఆర్ రామకృష్ణంరాజు, చిలుకూరి కుమా రదత్తాత్రేయవర్మ, పి రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి

భీమవరం: భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ధైర్యానికి, నిస్వార్థతకు ప్రతీకగా నిలిచిన అల్లూరి త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రిపై ఉందని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో భాగంగా, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అల్లూరి సీతారా మరాజు పేరు ధైర్యానికి, త్యాగానికి, నిస్వార్థ సేవకు ప్రతీకగా నిలిచిందని కొనియాడారు. కేవలం 27 సంవత్సరాల వయస్సులోనే బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా మన్యం ప్రజలను ఏకం చేసి, సాయుధ పోరాటం చేసి, వారి గుండెల్లో సిం హస్వప్నంగా నిలిచిన ధీరుడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు గారు, జిల్లా ఆర్మ్‌డ్‌రిజర్వ్ డీఎస్పీ ఎం .వి.వి సత్యనారాయణ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పె క్టర్ వి.పుల్లారావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



కొణితివాడలో అల్లూరి విగ్రహం వద్ద జోహార్లు అర్పిస్తున్న క్షత్రియ సంఘం నాయకులు



భీమవరం ఆదిత్య స్కూల్ విద్యార్థులు అల్లూరి వేషధారణలతో ఆకట్టుకున్న దృశ్యం



భీమవరం డీఎన్నార్ కళాశాల ఆవరణలో నారాయణరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

వంగవీటి రంగాకు ఘన నివాళి

పాలకోడేరు: బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి వంగవీటి మోహనరంగా అని పలువురు నాయకులు ఆయన సేవలను కొనియాడారు. శుక్రవారం మోగల్లులో ఆయన జయంతి సం దర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రంగా నిత్యం పేద ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పనిచేసిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొడ్డా సత్యనారాయణ, దొడ్డా రంగా, సాంబ్రాణి సంకురుడు, సాంబ్రాణి శ్రీనివాస్, సాంబ్రాణి సాయి, సంకు రత్నాజీ, మెగా శీను, సాంబ్రాణి సూర్యనారాయణ (చిన్న), దొడ్డా సతీష్ తదిత రులు పాల్గొన్నారు.

రంగా ఆశయాలు సాధించాలి

ఆకివీడు: వంగవీటి మోహన రంగ ఆశయ సాధ నలో యువత ముందుకు వెళ్లాలని నగర పం చాయతీ కౌన్సిలర్ నిమ్మల నాగు పిలుపు నిచ్చారు. స్థానిక మాదివాడలోని రంగా విగ్రహం వద్ద ఆయన జయంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండలంలోని కుప్పనపూడి గ్రామంలో రంగా జయంతి కార్యక్రమాన్ని నం ద్యాల చల్లారావు, స్థానిక రంగా అభిమానులు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమా లవేసి నివాళులర్పించారు.



మోగల్లులో వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



భీమవరంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరంలో...

భీమవరం: వంగవీటి మోహనరంగ జయంతిని శుక్రవారం భీమవరంలో రాధా రంగ మిత్ర మం డలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తాలూకా ఆఫీసు సెంటర్‌లోని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసంద ర్భంగా రాధా రంగ మిత్ర మండలి జిల్లా గౌరవా ధ్యక్షుడు ఉండపల్లి రమేష్ నాయుడు, అరేటి ప్రకాష్ మాట్లాడుతూ రాజకీయం, సామాజిక పరంగా అందరి మనస్సులో శాశ్వతంగా నిలిచిన వ్యక్తి మోహన్‌రంగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాధా రంగ మిత్ర మండలి సభ్యులు అగ్గిశెట్టి సిడ్నీ, బోకూరి విజయరాజు, చల్లా రాము, తదితరులు పాల్గొన్నారు.



ఆకివీడులో రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ నిమ్మల నాగు



వీరవాసరంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

రంగా అందరి వాడు

వీరవాసరం: సమాజంలోని అందరి అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి వంగవీటి మోహనరం గా అని పలువురు వక్తలు తెలిపారు. శుక్రవారం వీరవాసరం కాపు సంక్షేమ సేన, వనిత క్లబ్ ఆధ్వ ర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ నాయకుడు అల్లం నాగేశ్వరావు, జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు గుండా రామకృష్ణ, వైవి రత్నం, సంచార జాతుల అధ్యక్షుడు పెండ్ర వీరన్న, బండి శీను, వైస్ ఎం పీపీ అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, గుడాల భాను, తోట బుజ్జి, పాల మహేంద్ర, ముఖమట్ల దుర్గాప్రసాద్, తోట దుర్గాప్రసాద్, మల్లిపూడి అరుణ, గొర్రె రాధా సులోచన, కుంచె వేణు, అన్నపూర్ణ, గుండా మురళి, గుండా రమణ, గుత్తుల కృష్ణ, కామిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు ఆషాఢం సారె సమర్పణ

కాళ్ల: మండలంలోని సీసలి గ్రామంలో గ్రామ దేవ తలు శ్రీపోలేరమ్మ, శ్రీపోతురాజులకు ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం సారె సమర్పిం చారు. దీనిలో భాగంగా అమ్మవార్లకు సుమారు 400 కేజీలతో తయారు చేయించిన పలు రకాల స్వీట్లు, పండ్లు, పసుపు, కుంకుమ, గాజులతో మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ బాణాసం చా కాల్పులతో సుమారు 300 మంది మహిళలు సారె బిందెలతో ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వ హించి అమ్మవార్లకు సారె సమర్పించారు. భక్తిశ్ర ద్ధల నడుమ నిర్వహించిన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈసందర్భంగా అమ్మవారిని పలురకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో శాకాంబరీ అలంకరణ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రెడ్డి శ్రీనివా సరావు, విజయలక్ష్మి దంపతులు, నూకల భోగేంద్ర బాబు, కర్రెడ్డి సురేష్, తోట రామదాసు, వాస్కూరి శ్రీనివాసరావు, గణేశ్న పద్మారావు, కర్రెడ్డి భాస్కర రావు, జిమ్మా పెద్దలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



సీసలిలో ఊరేగింపుగా సారె తీసుకువస్తున్న మహిళలు

రక్తదానం ప్రాణదానంతో సమానం

భీమవరం: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సం దర్భంగా శుక్రవారం భీమ వరం పట్టణం నర్సయ్య అగ్ర హారంలోని సీతా రామరాజు విగ్రహం వద్ద అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో వివిధ సేవాకార్యక్ర మాలు నిర్వహించారు. ముందుగా అల్లూరి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆనంద్ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, మాక్స్‌విజన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో యువజనసంఘం నాయకులు ఎం వెంకట్రా జు, జీబీ రామరాజు, బిహెచ్ కిషోర్, అల్లూరి వాసు, అల్లూరి శివ తదితరులు పాల్గొన్నారు.



భీమవరం పట్టణంలో నర్సయ్యఅగ్రహారంలో రక్తదానం చేస్తున్న యువకులు

క్షత్రియ యువజన సేవాసమితి ఆధ్వర్యంలో..

పట్టణంలోని అడ్డవంతెన వద్ద క్షత్రియ యువజన సేవాసమితి ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించి పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ మాజీ చైర్మన్ ఏఎస్ రాజు, ఇందుకూరి రామలింగరాజు, పొత్తూరి బాపిరాజు, కలిదిండి కృష్ణంరాజు, అల్లూరి సుబ్రహ్మణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలను ఆదుకోవడమే లక్ష్యం

ఆకివీడు: పేద ముస్లింలను ఆదుకోవడమే లక్ష్యంగా 40 ఏళ్ల పాటు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడిగా కొనసాగుతున్నానని ఎండీ మదనీ చెప్పారు. స్థానిక సుఫీఖాదరీ ఫంక్షన్ హాలులో శుక్రవారం రాత్రి అన్వరీ మసీద్ వెల్ఫేర్ నూతన కమిటీ ఏర్పడి, ప్రమాణస్వీకారం చేసింది. ఈ సం దర్భంగా గౌరవ . అధ్యక్షుడిగా ఎన్నికైన మదనీ మాట్లాడుతూ పట్టణంలోని నాలుగు మసీదులకు అధ్యక్షుడిగా కొనసాగుతూనే అన్ని మసీదులకూ కమిటీల ఏర్పాటు చేసుకుని అభివృద్ధి పథంలో నడిచే విధంగా కృషి చేస్తున్నానని చెప్పారు. కమిటీ అధ్యక్షుడిగా ఎంపికైన ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ. మస్తాన్ వలీ మాట్లాడుతూ కపటం, స్వార్థం లేకుం డా ఆకివీడులో ముస్లింల ఐక్యతకు కృషి చేసిన మదనీ సేవలు ముస్లింలకు ఎల్లవేళలా ఉండాల న్నారు. నూతన కమిటీ కార్యదర్శిగా షేక్ సుభానీ, సహాయ కార్యదర్శిగా ఎండీ నిజాం బాబా, కోశా ధికారిగా షేక్ నాగూర్ మీరా, ఎంపికయ్యారు. కమిటీ సభ్యులుగా షేక్ బాజీ, మౌలానా, షేక్ సెద్ద సాహెబ్, సిద్దా సాహేబ్‌లతో కూడిన కమిటీ ప్రమా ణస్వీకారం చేసింది. కార్యక్రమానికి ముస్లిం నాయ కులు ఎండీ. సిద్ధిక్,బాషిద్, పలురువు ముస్లింలు పాల్గొన్నారు.



స్థానిక తీగలదొడ్డిలోని అన్వరీ మసీద్ వెల్ఫేర్ నూతన కమిటీ.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

పాలకోడేరు: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని పలువురు వక్తలు తెలిపారు. పాలకోడేరు ఏఎస్ఆర్ నగర్‌లో శుక్రవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రై డే నిర్వ హించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా తాగునీటి విషయంలో తగు జాగ్రత్త తీసుకోవడం వల్ల నీటి ద్వారా సంక్రమించి వివిధ రకాల రోగాలు సంక్రమిం చకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వీర్ల క్రాంతి కుమార్, జిల్లాఎపిడమియోలజిస్ట్ గాతల సుభాష్, ఆరోగ్య విస్తరణ అధికారి కె ప్రభాకర్, ఎం ఎల్ హెచ్ పి లలిత, ఏ ఎన్ ఎం హేమ, హెల్త్ అసిస్టెంట్ గోపాలకృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సింగయ్య భార్య అనుమానాలు ప్రభుత్వం తీర్చాలి



జీ సుందర్‌కుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి

ఉండి: మాజీ ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి పర్యటనలో రోడ్డు ప్రమాదం పాలై మృతి చెందాడని కూటమి నేతలు ఆరోపిస్తున్న తన భర్త సింగయ్య మృతిపై తనకు అను మానాలు ఉన్నాయని మృతుని భార్య లూర్దుమేరీ చేసిన ఆరోపణలకు కూటమి ప్రభుత్వం తగిన సమాధానం చెప్పి ఆమెకు న్యాయం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి జీ సుందర్‌కుమార్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన పత్రికా ప్రక టన విడుదల చేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో తనతో బాగానే మాట్లాడాడని అంబు లెన్స్‌లో ఆసుపత్రికి తరలించే సమయంలోనే ఏదో జరిగిందని లేదంటే తన భర్త చనిపోయేవాడే కాదని భార్య ఆరోపణలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ వెంటనే స్పదించి లూర్దుమేరీకి తగిన న్యాయం చేయాలని తెలిపారు.

అటకెక్కిన అన్నా క్యాంటీన్



ఆకివీడులో బోర్డు తిప్పేసిన అన్నా క్యాంటిన్

ఆకివీడు: స్థానికంగా అన్నా క్యాంటిన్ అటకెక్కింది. ఏడాదిగా స్థానిక దొరగారి చెరువు గట్టు వద్ద టీడీపీ నాయకుడి ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంటిన్ రెం డు రోజుల క్రితం ఎత్తివేశారు. బోర్డుల్ని తిప్పేశారు. ప్రారంభంలోక్యాంటిన్‌లో భోజనం చేసేందుకు పేదలు ఉత్సాహం చూపించారు. రాను రాను క్యాంటి న్‌కు వెళ్లేవారి సంఖ్య త గ్గిపోయింది. కోటా బియ్యం తో అన్నం పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వంలో అన్నా క్యాంటిన్ నియోజకవ ర్గంలో ఏర్పాటు చేయలేదు. టీడీపీ నాయకుడు జీవీ. సత్యనారాయణరాజు ఉత్సాహంగా ముందుకు వచ్చి ఏడాది పాటు క్యాంటిన్‌ను తన స్వంత ఖర్చుతో కొన సాగించారు. ఇటీవల ఏడాది పూర్తి కావడంతో భారం భరించలేక, లేక మరే మైనా జరిగిందా అనేది పలు వురు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గ కేంద్ర మైన ఉండిలో అన్నా క్యాంటిన్ ప్రభుత్వం మంజూరు చేసింది. కూటమి అధికారం వచ్చిన కొన్ని రోజులకే క్యాంటిన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. నేటికీ నిర్మాణం పనులు ప్రారంభించలేదు. దీంతో నియోజకవర్గంలో అన్నా క్యాంటిన్ హుష్ కాకి అయిం దని పలువురు ఆరోపిస్తున్నారు.

చెత్త నిర్మూలనకు పక్కా ప్రణాళిక రూపొందించాలి



అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలో చెత్త నిర్మూ లనకు పక్క ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పట్టణ పారి శుధ్యానికి తీసుకోవలసిన చర్యలపై భీమవరం ఆర్డీవో, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో భీమవరం ఆర్డీవో, మున్సిపల్ కమి షనర్ కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ ఏ.రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ పి.త్రినాధ రావు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.